# ఎన్నికల ఉల్లంఘన.. ఫిర్యాదులు

**మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో ఎంఐఎం, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులపై కేసులు**

సిటీబ్యూరో/చాదర్‌ఘాట్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఎన్నికల నిర్వహణ అధికారులు ఇస్తున్న ఫిర్యాదుల మేరకు మలక్‌పేట, యాకుత్‌పురా, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల నాయకులపై కేసులు నమోదయ్యాయి. ఎంఐఎం, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు, ఆయా పార్టీల అనుచరులపై కూడా కేసులు నమోదయ్యాయి. సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ రోహిత్ రాజ్ వివరాలను వెల్లడించారు.



**ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని, నోటీసులు జారీ చేసిన చాదర్‌ఘాట్ పోలీసులు**

- మలక్‌పేట ఆనంద్‌నగర్ కాలనీలో బీజేపీ అభ్యర్థి కరపత్రాలు పంపిణీకి అనుమతి తీసుకున్నాడు. ఆ కరపత్రాలపై కాపీల సంఖ్య, ప్రింటర్ పేరు వంటి సమాచారం లేకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, 41 (ఏ) సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు.
- మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ తన అనుచరులతో కలిసి 6వ తేదీన ముసారాంబాగ్ డివిజన్‌లోని పెద్దబజార్, ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తుండగా.. ఎంఐఎం పార్టీకి చెందిన ఫహద్ బిన్‌మహ్మద్ అక్కడ ప్రచారానికి అడ్డంకులు కలిగించాడు. కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. బెదిరించాడు. దీనిపై కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎల్.శ్రీనివాస్ గౌడ్ మలక్‌పేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేయడంతో, 7వ తేదీన కేసు నమోదు చేసి, బుధవారం నిందితుడిని అరెస్ట్ చేసి, 41(ఏ) సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు.
- మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 6వ తేదీన సంజీవయ్యనగర్‌లో పాదయాత్ర చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశాడు. ఆ కరపత్రాలపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, కాంటాక్టు నంబర్, ప్రతుల సంఖ్య.. లాంటి వివరాలు లేకపోవడంతో ఎన్నికల నిర్వహణ అధికారులు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. షేక్ అక్బర్‌పై కేసు నమోదు చేసి, 9వ తేదీన 41(ఏ) సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు.
- యాకుత్‌పురా నియోజకవర్గంలో బీజేపీ పార్టీ నాయకులు నామినేషన్ కోసం ర్యాలీ అనుమతి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధంలో ఉన్న డీజే, డ్రోన్ కెమెరాలు వాడారు. ఎన్నికల అధికారి ఇచ్చిన ఫిర్యాదుపై ఐఎస్ సదన్ పోలీసులు కేసు నమోదు చేసి, బీజేపీ కన్వీనర్ గౌలికర్ ధీరజ్ లాల్‌పై కేసు నమోదు చేశారు. ఈ మేరకు 41(ఏ) సీఆర్‌పీసీ సెక్షన్ కింద నోటీసులు జారీ చేశారు.
- మలక్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా బైక్ ర్యాలీని మూడు వందల మందితో నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకున్నారు. ర్యాలీలో మాత్రం 300 మందికి పైగా పాల్గొనడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అదే విధంగా.. జైకా హోటల్, తదితర ప్రాంతాల్లో పటాకులు కూడా కాల్చి, ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుపై డబీర్‌పురా పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం మహ్మద్ అదాన్నాన్ ఖమర్‌కు 41(ఏ) సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఎ1ను అరెస్టు చేయాల్సి ఉంది.
- ఎంఐఎం అభ్యర్థి నామినేషన్ సందర్భంగా 6వ తేదీన 400 మందితో బైక్ ర్యాలీకి అనుమతి తీసుకున్నాడు. ర్యాలీలో 800 మంది పాల్గొన్నారని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా క్రాకర్స్ కాల్చారంటూ ఎన్నికల నిర్వహణ అధికారులు చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించారనే ఆరోపణలపై చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం నిందితులు అబ్దుల్ షాలిద్(కార్పొరేటర్), సయ్యద్ అబ్దుల్లా రజ్వి, మహ్మద్ హబీబ్‌ను అరెస్ట్ చేసి, వారికి 41(ఏ) సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు.
- ముషీరాబాద్ పీఎస్ పరిధిలో 2 కేసులు నమోదయ్యాయి. రాంనగర్‌లో డీజే బాక్సులు వినియోగించి ట్రాఫిక్‌కు, ప్రజలకు అంతరాయం కలిగించిన పూస రాజు, తదితరులపై.. భోలక్‌పూర్‌లో నిర్వహించిన ప్రచారంలో డీజే బాక్సులతో ప్రజలకు అసౌకర్యం కలిగించిన అంజనీ కుమార్‌పై కేసులు నమోదు చేశారు. డీజే బాక్సులతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
- మలక్‌పేట నియోజకవర్గంలో 200 బైకులతో ప్రచార అనుమతి పొంది.. 400 మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో చాదర్‌ఘాట్ పోలీసులు మణికొండకు చెందిన నూతి రమేశ్ కుమార్, ఎల్బీనగర్‌కు చెందిన ప్రణీత్ కుమార్‌పై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు 41 (ఏ) సీఆర్‌పీసీ సెక్షన్ కింద నోటీసులు జారీ చేశారు.



**ఆడియోను ఆవిష్కరిస్తున్న సుద్దాల అశోక్‌తేజ**

## తెలంగాణ బాలోత్సవం.. ఆడియో ఆవిష్కరణ

చిక్కడపల్లి, నవంబర్ 9: రాబోయే కాలంలో కాబోయే కథానాయకులు బాలలేనని గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. తెలంగాణ బాలోత్సవం 16 నుంచి 18 తేదీ వరకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'బాలోత్సవం పిల్లల జాతర– 2023 ఆడియో ఆవిష్కరణ నిర్వహించారు. ఆడియోను ఆవిష్కరించిన అశోక్‌తేజ మాట్లాడుతూ.. చికిత్స కన్నా నివారణ మంచిదంటారని అన్నారు. సమాజంలో బాల బాలికలకు మంచి, చెడు అర్థం చేయించటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి ఎస్.సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ మమత, వైవీ రావు, రామరాజు. టి.రమేశ్. పీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ టూ హార్ట్ టాక్

**రౌడీషీటర్ల ఇంటికి వెళ్లి.. నేరుగా కౌన్సెలింగ్**

**పని ఉంటే తప్ప.. బయటకు వెళ్లొద్దని చెప్పండి**

**రౌడీషీటర్స్ కుటుంబ సభ్యులకు మహిళా ఐపీఎస్‌ల కౌన్సెలింగ్**

సిటీబ్యూరో, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఎన్నికల నేపథ్యంలో నగర పోలీసులు రౌడీషీటర్లపై పటిష్ట నిఘాను పెంచారు. సెంటిమెంట్‌తో వారిని ఇంటిలోనే ఉండేలా కట్టడి చేస్తున్నారు. రౌడీషీటర్లలో మార్పు తెచ్చేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య 'హార్ట్ టూ హార్ట్ టాక్' పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో భాగంగా రౌడీషీటర్లు దారి తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జోన్‌ను ఒక మహిళా ఐపీఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించారు. దీంతో జోన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల ఇంటికి నేరుగా మహిళా ఐపీఎస్ అధికారులు వెళ్లి మాట్లాడుతున్నారు. ఆ ఇంట్లో ఉండే రౌడీషీటర్‌తో పాటు అతడి భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కూడా మాట్లాడి, కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. రౌడీషీట్ నమోదు కావడంతో వచ్చే సమస్యలను వివరిస్తున్నారు. ఎన్నికల సమయంలో వారిని కుటుంబ సభ్యులు జాగ్రత్తగా చూసుకోవాలని, అనవసరంగా బయటకు వెళ్లనీయవద్దని సూచించారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు.. తమ పనులు ముగించుకొని నేరుగా ఇంటికి చేరుకునే విధంగా వారికి రోజు కౌన్సెలింగ్ ఇవ్వాలని కుటుంబ సభ్యులతో పోలీసు అధికారులు చెబుతున్నారు. రౌడీషీటర్ల ఇంటికి మహిళా ఐపీఎస్ అధికారులు వెళ్లి.. సూచిస్తున్న సూచనలు కుటుంబ సభ్యులు శ్రద్ధగా వింటున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌తో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి ఇంటి నుంచి బయటకు పంపియ్యమంటూ హామీ ఇస్తున్నారు.



**కవాడిగూడలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు**

### జోన్ల వారీగా అధికారులు..

జోన్ల వారీగా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా అధికారులు.. సెంట్రల్ జోన్ డీసీపీ, ఐసీసీసీ పుష్ప, మహిళా భద్రత ఏసీపీ ప్రసన్న లక్ష్మి, నార్త్‌జోన్ డీసీపీ చందనా దీప్తి, సౌత్ జోన్ డీసీపీ సీసీఎస్ శిల్పవల్లి, సౌత్/వెస్ట్ డీసీపీ, టాస్క్‌ఫోర్స్ నిఖిత పంథ్, సౌత్ ఈస్ట్ డీసీపీ, ఉమెన్ సేఫ్టీ కవిత, వెస్ట్‌జోన్ డీసీపీ, టీఎస్‌నాబ్ సునీతా రెడ్డి ఉన్నారు.



**ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు అందజేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి**

## వేదంలో రాణించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

కీసర, నవంబర్ 9: విద్యార్థులు వేదంతో పాటు మరిన్ని రంగాల్లో చక్కటి ప్రతిభను కనబరిచి ముందుకెళ్లాలని తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి తెలిపారు. కీసరగుట్టలోని శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాలలో గురువారం 25వ స్నాతకోత్సవం, 42వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జ్ఞానపీఠం ప్రధానాచార్యులు గుడా శ్రీనివాసశర్మ అవధాని పాఠశాలకు సంబంధించిన వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేద విద్యార్థులు వేదంతో పాటు కంప్యూటర్ రంగంలో కూడా చక్కగా రాణించాలన్నారు. వేద విద్య అధ్యయనం పూర్తి చేసిన వారు భక్తులు, భగవంతునికి మధ్య అనుసంధానంగా ఉంటారన్నారు. వేదంలో రాణించిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం అపస్తంభ స్మార్థం, శైవాగమనంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రాలు, ప్రోత్సాహక రూపంగా ప్రవేశ సమయంలో తిరుమల తిరుపతి వారిచే ఆగమ, స్మార్థ విద్యార్థుల పేరున జమచేసిన ఒక లక్ష రూపాయలతో పాటు నగదు, పది గ్రాముల శ్రీవారి రజత పతకాలు అందజేశారు. ఈ వేడుకల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేద విభాగ ప్రముఖులు దువ్వూరి ఫణియజ్ఞేశ్వర సోమయాజులు, ముందిగొంగడ శంకర శర్మ, విష్ణుభట్ట లక్ష్మీనారాయణ ఘనాపాటి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ, అవధాని తదితరులు పాల్గొన్నారు.



**నేపాల్ వేదికగా జరిగిన ఇండో-నేపాల్ మిక్స్‌డ్ నెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో టైటిల్ దక్కించుకున్న భారత జట్టు. దేశం తరఫున తెలంగాణ నుంచి నలుగురు ప్రాతినిధ్యం వహించారు. బాలరాజు, గోపీ, వేదవ్యాస్, నవ్య భారత్‌కు ఆడారు.**


**यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ**

**EC నగర్ చర్లపల్లి శాఖ (12491)**
ప్లాట్ నెం. 29, EC నగర్ దగ్గర, ఫేజ్-II, IDA చర్లపల్లి, హైదరాబాద్-500 051. ఫోన్ నం. 040-27260717

**SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

**M/s. Essen ఇంజినీర్స్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దాని ప్రొప్రయిటర్: శ్రీ వి.నాగేశ్వరరావు,** ప్లాట్ నెం. 159E, ఫేజ్-2, IDA-చర్లపల్లి, హైదరాబాద్-500 051, **2) వల్లూరు నాగేశ్వరరావు (ప్రొప్రయిటర్)** 1-7-172/2/11, F-11, క్రియేటివ్ ఎన్‌క్లేవ్, కమలా నగర్, ECIL-500 062, **హామీదారు: వి. శేషారత్నం, భర్త: నాగేశ్వరరావు,** ప్లాట్ నెం. 68, ఫేజ్-1, సాకేత్, కాప్రా, హైదరాబాద్-500 062 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చర్లపల్లి శాఖ**కు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతోసహా 30-09-2023 నాటికి **రూ. 20,69,196.50 (ఇరవై లక్షల అరవై తొమ్మిది వేల నూట తొంభై ఆరు రూపాయల యాభై పైసలు మాత్రమే)** రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చర్లపల్లి శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే **స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన 29-11-2023న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడ మైనది. వేలం కొరకు ఆస్తి వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం, బిడ్ మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

**స్థిరాస్తి వివరణ:** రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా మున్సిపాలిటీ పరిధిలో కమలా నగర్, క్రియేటివ్ ఎన్‌క్లేవ్ వద్దగల 536.1/2 చ.గజాల మొత్తంలో 35.00 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతోసహా 550.00 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో సర్వే నెం. 315లో ప్లాట్ నెం. 20-Dపై మున్సిపల్ నెం. 7-172/5/11 కలిగిన మూడవ అంతస్తులో నెం.11 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 30'-00'' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. D-11, తూర్పు: మెయిన్ రోడ్, పడమర: ప్లాట్ నెం. D-19.

**రిజర్వు ధర : రూ. 20,40,000/-** | **బయానా : రూ. 2,04,000/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 29-11-2023న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య**

**బయానా మొత్తం దాఖలుకు చివరి తేది:ఇ-వేలం ప్రారంభం అయ్యేవరకు**

**పై ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం:20-11-2023న మ. 2.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య**

**ఆస్తి తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు : 9703372671 & జి. విజయ్ కుమార్**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకొనవచ్చును.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

**తేది: 07-11-2023** | **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్** | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**